తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
19 మే 2026
పేజీలు : 08
Follow :

# ఎస్సీ, ఎస్టీలపై దాడుల కేసులను పరిష్కరించాలి

## బాధితులకు పరిహారం ఇవ్వడంలో జాప్యం తగదు : ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ మల్లు రవి

**గద్వాల నడిగడ్డ,మే 18 (జనంసాక్షి)**

ఎస్సీ ఎస్టీలపై దాడుల కారణంగా నమోదైన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు పరిహారాన్ని అందజేయాలని ఎంపీ మల్లురవి అన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా షెడ్యూల్డ్ కులాల, తెగల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించి 2024 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు 239 అట్రాసిటీ కేసులు నమోదు కాగా, 51 కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. రకరకాల కారణాలతో కేసులను పరిష్కరించకపోవడం, బాధితులకు పరిహారాన్ని అందజేయడంలో జాప్యం చేయడం తగదన్నారు. ఈ కేసులకు సంబంధించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ప్రత్యేక చొరవతో పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఎంపీ కోరారు. కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అట్రాసిటీ కేసులు పరిష్కారం అయిన కేసుల్లో ఇప్పటి వరకు బాధితులకు రూ.50.25 లక్షల పరిహారాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. బడ్జెట్ మంజూరైనప్పటికీ వివిధ కారణాలతో రూ.40 లక్షల పరిహారాన్ని బాధితులకు అందజేసేందుకు పెండింగ్ లో ఉందన్నారు. కమిటీ సభ్యుల సహకారంతో అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన వారిని ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. ఈ సమావేశంలో అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పి మొగిలయ్య, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, కమిటీ సభ్యులు కురుమన్న, నర్సింహులు, సురేష్, మల్లికార్జున్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



# 20న మెడికల్ షాప్‌ల బంద్




**కొల్చారం, మే 18 (జనంసాక్షి) :** ఈ నెల 20న మెడికల్ షాప్‌ల బందుకు పిలుపునిస్తున్నట్లుగా డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు, కౌడిపల్లి కొల్చారం, చిలప్ చెడ్ మండలాల మెడికల్ షాప్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరుగొండ అశోక్ కుమార్ తెలిపారు. అసోసియేషన్ నాయకులతో కలిపి స్థానిక తహసిల్దార్, ఎస్ఐలకు మెమొరండం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆన్లైన్ మందుల అమ్మకాలు, అనుచిత ధరల మినహాయింపులను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండల స్థాయిలో బందుకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు పొన్నం మనోహర్, కోశాధికారి మాలి వెంకన్న, జిల్లా ఈసీ మెంబర్ కాలేరు శ్రీనివాస్ గోకుని రాజా గౌడ్ సందీప్ రెడ్యా నరసింహారెడ్డి ప్రభాకర్, ప్రశాంత్, శంకర్ గౌడ్, అనిల్ గౌడ్, ఫ్రేమ్, కుమార్, రహీం, యూసుఫ్, హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహితపై లైంగికదాడి

**వెల్దుర్తి మే 18 (జనంసాక్షి) :** వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో మహిళపై లైంగిక దాడి యత్నం ఆదివారం జరిగినట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు. వివరాల్లోకెళ్తే.. ఓ గ్రామంలో బాధితురాలు తన కుమారులతో కలిసి గ్రామానికి చెందిన చాకలి పోచయ్య ఇంట్లో ఉంటుంది. ఆదివారం మధ్యాహ్నం పోచయ్య తన ఐదుగురు స్నేహితులతో కలిసి ఇంటికి వచ్చి కోడి మాంసం వడ్డించుకుని మద్యం సేవించినట్లు తెలిపారు. తన కుమారుడు ఇంటికి వచ్చి తనను నిద్ర లేపగా తన దుస్తులు సరిగ్గా లేకపోవడంతో గమనించినట్లు ఆమె అన్నారు. తాను స్పృహలేని సమయంలో పోచయ్య అతని స్నేహితులు తనపై మరి ఎవరైనాలైంగిక దాడికి ప్రయత్నించవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈమేరకు బాధితురాలుఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన జరిగిన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు తెలిపారు.



# తరలిపోతున్న కలప

## అటవీ శాఖ అధికారులు ఎక్కడ..?

**రాజాపూర్, మే18(జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలో ఇష్టారాజ్యాంగా చెట్లు నరుకుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. రాత్రి అయ్యిందంటే చాలు టింబర్లకు తరలుతున్న కలప బారి వృక్షాలు సైతం వంట చెరుకు పేరుతో బహిరంగంగా కలప టింబర్ యజమానులు, కట్టెలు అమ్ముతుంటే అటవీశాఖ పట్టించుకోదు. ఒకపక్క గ్లోబల్ వార్మింగ్‌తో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యి ప్రజలు ఇబ్బంది పడుతుంటే, మనం వృక్షాలను నరికి అడవులు లేకుండా చేస్తే ఎలా అని వృక్ష ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాత్రి రంగారెడ్డిగూడ జాతీయ రహదారిపై దర్జాగా కలప అధికలోడుతో వెలుతున్న ట్రాక్టర్‌ను చూస్తే అక్కడి పరిస్థితి అవగతమవుతోంది.



# ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారుల దుర్మరణం

## శోకసముద్రంలో కుటుంబ సభ్యులు



**రాయికోడు, మే 18 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం, రామోజీ పల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం గోర సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముగ్గురు 14 సంవత్సరాల లోపు వయసు గల చిన్నారులు గ్రామ శివారులోని ఓ వాగు గుంతలో ఈతకు వెళ్లి గల్లంతయ్యారు. రాత్రి సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ తన సిబ్బందితో కలిసి వెళ్లి మృతదేహాలను బయటకు తీసేందుకు ముమ్మరంగా గాలించి మృతదేహాలను వెలికి తీశారు. గ్రామస్తులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని పీపడపల్లి గ్రామ పంచాయతీలో గల రామోజీ పల్లి గ్రామానికి చెందిన మున్నూరు రాములు కుమారుడు, బసవలింగం 13, మున్నూరు లక్ష్మణ్ కుమారుడు, మణిరాజ్, 9, రాయిపల్లి చంద్రయ్య కుమారుడు నిరంజన్ 10 లు కలిసి ఆదివారం సాయంత్రం గ్రామ సమీపంలోని ఒక వాగు గుంతలో సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లారన్నారు. ప్రమాదవశాత్తు గుంతలో కాలుజారి మునిగిపోయినట్లు తెలిసింది. బసవలింగం వివేకానంద పాఠశాలలో ఎనిమిదో తరగతి పూర్తి చేయగా,మణిరాజ్ అదే పాఠశాలలో మూడో తరగతి పూర్తి చేశారన్నారు, నిరంజన్ రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతూ పూర్తి చేశారన్నారు. ముగ్గురు విద్యార్థులు ప్రమాదవశాత్తు గుంతల పడి అకాల మరణం చదవడంతో రామోజీ పల్లి గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. సంఘటన స్థలాన్ని జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు సందర్శించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.



## భవిష్యత్తులో సంభవించే ఎలాంటి విపత్తులనైన సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం

**- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక**

**- గుడేబల్లూర్, వాసునగర్‌లో జిల్లా యంత్రాంగం లైవ్ డెమో**



**కృష్ణ, మే 18 (జనంసాక్షి):** భవిష్యత్తులో సంభవించే ఎలాంటి విపత్తులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉందని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ డీఎమ్ ఎ) ఆదేశాలు, రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్ డి అర్ ఎఫ్) సూచనల మేరకు నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం నదీ పరివాహక ప్రాంతమైన గుడేబల్లూర్ పరిధిలోని వాసునగర్‌లో సోమవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. భారీ వరదలు సంభవించిన సందర్భంలో ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో స్పందనా బృందాలు ఎలా పనిచేయాలనే అంశాలపై ఈ మాక్‌డ్రిల్ చేపట్టారు. మాక్‌డ్రిల్‌లో భాగంగా వరదల కారణంగా వాసు నగర్ లో ముంపునకు గురై చిక్కుకున్న ప్రజలను ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు, అగ్నిమాపక, పోలీస్ శాఖలు సురక్షితంగా రక్షించే చర్యలను ప్రదర్శించారు. స్పందనా బృందాలు సమన్వయంతో పనిచేస్తూ బోటు, లైఫ్ జాకెట్ల సాయంతో ప్రజలను రక్షించి, ప్రథమ చికిత్స అందజేసి అంబులెన్సులో సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. ఈ మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక పరిశీలించి, సహాయక చర్యల నిర్వహణ తీరును దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు వచ్చి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సమయంలో ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ప్రజల్ని ఎలా కాపాడాలని అంశంపై మార్క్‌డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ శాఖలు సంసిద్ధత కోసం ఈ మాక్ డ్రిల్ అనేది ఎంతో ముఖ్యమైన ప్రక్రియ అని తెలిపారు. వరదలు వచ్చి అత్యవసర పరిస్థితులు ఏర్పడే ఏడు ప్రదేశాలను జిల్లాలో గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. 10 సెంటీమీటర్స్ పైన వర్షపాతం నమోదు అయితే కృష్ణానదికి 6నుంచి 7లక్షల క్యూసెక్కుల నీరు వస్తే వాసునగర్‌లో వరద నీటితో అత్యవసర పరిస్థితి ఏర్పడే నేపథ్యంలో ఇక్కడ మోక్‌డ్రిల్ నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, నీటిపారుదల శాఖ, ఇతర ముఖ్యమైన శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలను సంసిద్ధతను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, డీఎఫ్ఓ సురేష్ రెడ్డి, ఆర్‌అండ్‌బీఎస్ ఈ వెంకట రమణ, ఆర్డీవో మేఘూగాంధీ, పీఆర్‌ఈఈ అశోక్, జిల్లా మత్స్య అధికారి రెహమాన్, పశుసంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, డీపీఆర్వో రషీద్, కృష్ణా తహసిల్దార్ శ్రీనివాస్, వాసు నగర్ సర్పంచ్ సాశీతమ్మ, ఇతర జిల్లా శాఖల అధికారులు,రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిది

**- యునెస్కోగుర్తించడం గర్వకారణం**

**- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక**



**కృష్ణ, మే18(జనంసాక్షి):** ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడు మల్ నిలువు రాళ్ల (మెన్హిర్స్)ను ఆమె సందర్శించారు. నిలువు రాళ్లు, సప్తర్షి మండలంతో ఖగోళ పరిజ్ఞానాన్ని, కాలాలను, వాతావరణ మార్పులను ఆనాడే తెలుసుకునేవారని, కాలాలను గుర్తించడానికి ఆది మానవులు నిలువు రాళ్లను ఓ క్రమంలో ఏర్పాటు చేసినట్లు ఆర్కియాలజీ శాఖకు చెందిన అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఎలాంటి సాంకేతికత లేని 4 వేల సంవత్సరాల క్రితమే రాళ్ల ద్వారా తెలుసుకోవడం అనేది ఆబ్బురపరిచేలా, అద్భుతంగా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 18 నుంచి 23 వరకు యువ జన క్రీడా/పర్యాటక వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ఆమె సూచించారు. రాష్ట్ర పర్యాటక శాఖకు సంబంధించిన వారోత్సవాల టూరిస్ట్ గైడ్ పోస్టర్‌తో పాటు మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టతను తెలిపే ప్రచార పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో రషీద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేశ్ శెట్టి, మూడ్ మల్ సర్పంచి, పురావస్తు శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదులక్షల ఎల్‌ఓసిని అందజేసిన

**- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**



**అలంపూర్, మే18(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామానికి చెందిన బోయ పరమేష్‌కు ఆపరేషన్ కొరకు 5,00,000/- రూపాయల ఎల్‌ఓసి కాఫీని కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే మానపాడు మండలకేంద్రానికి చెందిన రఫిక్ అహ్మద్‌కు 51000/-రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగని బాల్య వివాహాలు, హరిస్తున్న బాల్యం

**మల్దకల్ మే 18 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో బాల్యవివాహాలు కొనసాగుతూనే ఉన్నాయి. బాల్య వివాహాలు అరికట్టడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం ప్రముఖుల ఒత్తిడి వల్ల బాలల జీవితాలు అంధకారంగా తయారవుతున్నాయి.గత రెండు నెలల నుండి జిల్లాలోని బాల్యవివాహాలు జరుగుతున్న అధికారులకు సమాచారం అందిన వెంటనే స్పందించినామమాత్రంగా కౌన్సిలింగ్ ఇచ్చి 18 సంవత్సరాలు నిండే వరకు పెళ్లిళ్లు చేయమని రాతపూర్వకంగా రాయించుకొని అధికారులు చేతుల్లో పెడుతున్నారు.ఆ తర్వాత వారి పని వారిదే అధికారులకు ఆ మాత్రం బాలలకు ఏమైనా పర్వాలేదు. బాలల జీవితాలు నాశనమై ఇబ్బంది లేదు గత సంవత్సరం నుండి జిల్లాలోని బాలల సంక్షేమ సమితి (సిడబ్ల్యుసి)ఉన్నప్పటికీ బాలలకి బాల్య వివాహాల నుండి న్యాయం జరగడం లేదు.అధికారులు రాత్రి సమయంలో కూడా సమాచారం అందుకొని వారి దగ్గరికి వెళ్లి పెళ్లిళ్లు ఆపడానికి వెళ్లగా వెంటనే ప్రముఖుల నుండి ఫోన్లు చేసి అధికారులపై ఒత్తిడి చేసి రాతపూర్వకంగా లెటర్ తీసుకొని వెనుతిరిగి రావాల్సిన పరిస్థితి అంతే తప్ప అధికారులు ఏం చేయలేని పరిస్థితి ఉంది. గ్రామాల్లో ఎంత అవగాహన కల్పించిన ఫలితం లేదని కేసులు జరుగుతున్న భయము భక్తీ లేకుండా బాల్యవివాహాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.ఇంకా మారైన ఉన్నతాధికారులుచొరవ తీసుకొని బాల్య వివాహాలు నిలుపుదలకై అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఉత్సాహంగా సాగిన '2కే రన్'

**- ప్రారంభించిన చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**




**పెబ్బేరు, మే 18 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న యూత్ మరియు స్పోర్ట్స్ వారోత్సవాలు పెబ్బేరు పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సోమవారం పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ '2కే రన్' (2K Run) నిర్వహించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేష్ గౌడ్, ఎంపీ డీవో వెంకటేష్, ఎంఈఓ జయరాములు,ఎంపీఓ రోజా మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు జములమ్మ దాసరీ రాముడు, పర్వీన్ షకీల్, వెంకట్ రాములు, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, బుర్రమోని రాములు యాదవ్ పాల్గొన్నారు.

## మండలంలో శరవేగంగా ఆలయ నిర్మాణ పనులు



**కేటీదొడ్డి, మే18 (జనంసాక్షి):** కేటీదొడ్డి మండలం వెంకటాపురంలో వెలసిన శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ అలివేలు మంగమ్మ అమ్మ వారి దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే శంకుస్థాపన, పునాది పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. తాజాగా ఆలయ నిర్మాణంలో కీలకమైన స్లాబ్ వేయడం కూడా పూర్తి కావడంతో, ఆలయం ఒక సుందరమైన రూపాన్ని సంతరించుకుంటోంది. ఈ ఆలయ నిర్మాణం పూర్తిగా పూర్తయితే, రాబోయే రోజుల్లో భక్తులకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారితో పాటు అమ్మవారి దివ్య దర్శనం కూడా ఒకే ప్రాంగణంలో లభించనుంది. పనులు వేగంగా జరుగుతుండటం పట్ల స్థానిక భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పాతపాలెంలో ఘనంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**కేటీదొడ్డి, మే 18 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన - ప్రగతి నివేదిక'లో భాగంగా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో కేటీదొడ్డి మండలం పాతపాలెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా. K.సదయ్య, రైతులకు వ్యవసాయంలో మేలైన దిగుబడులు సాధించడం, పెట్టుబడులు తగ్గించుకోవడంపై విస్తృత అవగాహన కల్పించారు. ముఖ్యంగా కింది 6 ప్రాధాన్యత అంశాలపై రైతులకు దిశా నిర్దేశం చేశారు. యూరియా వినియోగం తగ్గించడం అవసరానికి మించి యూరియా వాడటం వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ, సమర్థవంతమైన వినియోగంపై పంటల వైవిధ్యీకరణ ఒకే రకమైన పంటలు వేయకుండా, లాభసాటి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. రసాయన మందుల నియంత్రణ విచక్షణారహితంగా రసాయన మందులు వాడకుండా, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని కోరారు. మేలైన నీటి వినియోగం మారుతున్న కాలానికి అనుగుణంగా నీటిని పొదుపుగా వాడుకునే ఆధునిక నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి G.మాధురి, పాతపాలెం గ్రామ సర్పంచ్ శారద, మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరిగుంతం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**- మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**



**కొల్చారం, మే 18,(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేతలు పలు అంశాలను గురించి చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, వరి కోయలను కాల్చడం వలన జరిగే నష్టం,వరి పంటలో వచ్చే చీడ పీడ గురించి, మార్కెట్ ప్రేఫరెడ్ గురించి, సమతుల్య ఎరువుల వినియాగం, మట్టి నమూనా సేకరణ గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ సైంటిస్ట్ డాక్టర్. పి. సతీష్ , డాక్టర్. సిహెచ్ రమ్యశ్రీ, సర్పంచ్ పుట్లగల్ల మోహన్, ఉపసర్పంచ్ బాంచ వీరేశం, వార్డు సభ్యులు అరిగే రమేష్ , బోడ దాస్ , సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, గ్రామ పెద్దలు నహీం, తిమ్మయ్య గారి శ్రీహరి గౌడ్, అచ్చన్నపల్లి దుర్గయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీదేవి,వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు పాల్గొన్నారు.

## నూతన పీహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్



**కృష్ణ, మే18 (జనంసాక్షి):** నారాయణ పేట జిల్లా కృష్ణా మండల కేంద్రంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. కోటి 43 లక్షల తో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక పరిశీలించారు. కేంద్రంలోని వివిధ విభాగాల గదులను చూశారు. ఇంత వరకు కృష్ణా మండలానికి పీహెచ్ సీ లేదా అని ప్రశ్నించగా కృష్ణా మండలం కొత్తగా ఏర్పడిందని, గతంలో మాగనూరు పీ హెచ్ సీ లోనే కృష్ణ మండలానికి చెందిన ప్రజలు సేవలు పొందేవారని, ఇప్పుడు కొత్తగా నిర్మించిన పీ హెచ్ సీ అందుబాటులోకి రానుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కలెక్టర్ కు తెలిపారు. నూతన పీ హెచ్ సీ లో ఇంకా ఏమైనా పనులు మిగిలి పోయాయా? అని కలెక్టర్ అడగడంతో .. పనులన్నీ పూర్తయ్యాయని డీ ఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. అయితే జూన్ 2 న నూతన పీ హెచ్ సీ ప్రారంభోత్సవానికి జిల్లా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సమయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తహసిల్దార్ శ్రీనివాస్, డిపివో బిక్షపతి, కృష్ణా గ్రామ సర్పంచి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న మెడికల్ షాప్‌లు బంద్

**- తాసిల్దార్‌కు వినతి పత్రం**



**చిన్నశంకరంపేట, మే 18(జనంసాక్షి):** అఖిలభారత డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈనెల 21 తేదీన 15 లక్షలకు పైగా మెడికల్ షాపులు బంద్ పాటిస్తున్నామని ఇందులో భాగంగా చిన్న శంకరంపేట మండల పరిధిలోని మెడికల్ షాపులు బంద్ నిరసన పాటిస్తున్నట్లు కెమిస్ట్ అండ్ డ్రా గిస్ట్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ అధికారి రాజుకు ఎస్ఐ శివానందంకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్పొరేట్ కంపెనీల అండ దండలతో నడుస్తున్న ఆన్లైన్ ఫార్మసీలు భారీ డిస్కౌంట్ ఇస్తూ సాంప్రదాయ మెడికల్ షాపులకు నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. దీనివల్ల ఆన్లైన్ మందుల అమ్మకాలను నిషేధించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని : సిఐటియు




**మక్తల్, మే18 (జనంసాక్షి):** ఆశావర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గౌరమ్మ, గోవిందమ్మ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మక్తల్ శాసనసభ్యులు, మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నివాసం దగ్గర పిఏకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ప్రతినెల 1వ తారీఖున పరితోషకాలు వేయాలని ఆశలకు ఉద్యోగ భద్రత పిఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ప్రమాద బీమా 50 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, దాన సంస్కరణాల మట్టి ఖర్చులు 50 వేలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్నటువంటి లిప్రాసి మూడు సంవత్సరాల బిల్లులు వెంటనే ఇవ్వాలని ఆశా వర్కర్లకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పిస్తామని తదితర అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నెల సక్రమంగా వేతనాలు కూడా ఇవ్వకుండా ఆశావర్కర్లు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయంగా రావలసిన హక్కుల కోసం పోరాడుతుంటే పోలీసుల ద్వారా నిర్బంధాలు ప్రయోగించి ఆశావర్కర్ల ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమతో జాబ్‌చాట్‌లో లేని అనేక రకాల పనులను చేయిస్తూ అదన పనిభారాలను మోపుతూ ఆశవర్కర్ల అనారోగ్యలకు కారణమవుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గౌరమ్మ, గోవిందమ్మ, పద్మ, యశోద, ఇందిరా, సుజాత, శివలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా చెక్‌పోస్ట్‌ల దగ్గర జల్లెడ పడుతున్న గద్వాల పోలీసులు

**గద్వాల నడిగడ్డ,మే 18 (జనంసాక్షి);** బక్రీద్ పండగ నేపథ్యంలో చెక్ పోస్ట్ ల ద్వారా పశువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు గద్వాల జిల్లా పోలీసులు, పశు సంవర్ధక శాఖ వారు జల్లాడ బడుతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఈసారి కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పాటు ,జిల్లా ఉన్నత స్థాయి అధికారులు కూడా పాల్గొని చెక్ పోస్ట్‌లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, కట్టుదిట్టమైన ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. రానున్న బక్రీద్ పండగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిడ్డమైన చర్యలు తీసుకోవాలని చెక్పోస్టులలో 24X7పూర్తి నిఘా పెట్టీ ఇతర రాష్ట్రాల నుంచి వడ్లు, మొక్క జొన్నలు రాకుండా అలాగే పశువుల అక్రమ రవాణా జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించినట్లు తెలుస్తుంది. మే 27న బక్రీద్ పండగ జరగనున్న నేపథ్యంలో అన్ని మండలాల ఎస్సైలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జాగ్రత్తలు తీసుకుంటూ, మండలం లెవెల్లో సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాగే చెక్‌పోస్టులలో పశువుల అక్రమ రవా



ణాకు చెక్ పెట్టాలని, వరి, మొక్కజొన్న ధాన్యాలు ఇతర రాష్ట్రాల నుంచి మన జిల్లాలోకి రవాణా జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించినట్లు తెలుస్తుంది. జోగులాంబ గద్వాల జిల్లాలో బల్గేరా, నందిన్నె, ఇర్కిచేడ్, ఎర్రవల్లి, బైరాపురం, టోల్ గేట్ ల దగ్గర ప్రత్యేక చెక్పోస్టుల ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని పోలీసులు, ఇతర సిబ్బంది డేగ కళ్ళతో, రాత్రింబగళ్లు విధులు నిర్వహిస్తూ అక్రమంగా పశువుల రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని ఇటీవల రాష్ట్ర డిజిపి తెలంగాణ అన్ని జిల్లాలకు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలు ఈనెల 27 వరకు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.

## ఈఏపిసెట్ 2026 ఫలితాలలో స్కాలర్స్ కళాశాల విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు




**వనపర్తి రూరల్, మే 18, (జనంసాక్షి) :** 2026 ఇంజనీరింగ్ మరియు అగ్రికల్చర్ ఎంట్రన్స్ పరీక్షలలో స్కాలర్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో కె. తేజ హరిణి 3634 ర్యాంకు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానం పొందడం విశేషం. అదేవిధంగా డి. మహేష్ - 6257, జి.గాయత్రి - 8208, అలీషా సాజీ - 8334, జి. బాంధవి - 9756, ఎస్. వర్షిత - 11159, టి. బిందు - 11519, కే. హరిత రాణి - 14674, ఎన్. రాంచరణ్ - 15575, ఎం.ప్రత్యూష - 15738, సి.మమత - 15899, ఎన్. చరిత - 16349, జి.స్పందన - 16734, డి.పల్లవి - 17457, వై.జ్ఞానేశ్వరి - 18926 ర్యాంకులు సాధించి కలశాలకు ఎప్పటిలాగే మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ మరియు ఇంజనీరింగ్ విభాగాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్య సభ్యులు డాక్టర్ పి. జగదీశ్వర్, డాక్టర్ జి. వరప్రసాదరావు, డాక్టర్ ఎల్. సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ బి.నాగేశ్వర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాళ్లు ఏ.శ్రీధర్, బి.మధుసూదన్ గుప్తా, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది సోమవారం శాలువాలు, బొకేలు అందించి ఘనంగా సత్కరించారు.

## వేసవిలో ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి**



**ఉర్కొండ మే 18, (జనంసాక్షి);** వేసవికాలం దృశ్య ఉపాధి కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్ప పహాడ్ గ్రామ సర్పంచ్ బెక్కర సునీత రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పపాడు గ్రామంలో ఉపాధిపని చేస్తున్న ప్రదేశంలో కూలీలతో ముచ్చటించారు. కూలీలకు మంచి నీరు బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలం కాబట్టి ఎండలు ముదురుతున్న తరుణంలో ఉదయం తొందరగా వచ్చి పని పూర్తి చేసుకుని తొందరగా వెళ్లాలని ఈ సందర్భంగా కూలీలకు సూచించారు. ఉపాధి కూలీలకు నేటి సౌకర్యం కల్పించాలని పని ప్రదేశంలో వారికి ఎలాంటి ఇబ్బంది కలవకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ భాగ్యరాణి శివ, మాజీ సర్పంచ్,మండల ఓబీసీ అధ్యక్షులు కానుగుల బుచ్చయ్య గ్రామస్తులు ఉన్నారు.

## ప్రజా సమస్య పరిష్కారం కోసం గుర్తొచ్చేదే సిపిఎం పార్టీ జెండా



**వీపనగండ్ల, మే 19(జనంసాక్షి):** సిపిఎం వీపనగండ్ల, చిన్నంబాయి మండల కమిటీ ల ఆధ్వర్యంలో మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు గోపాల్ దిన్నె గ్రామంలో నిర్వహించిన సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు అన్నారు. ఆయిల్,గ్యాస్ సంక్షోభం వల్ల వస్తువుల ధరలు పెరగడం జరిగింది ఈ మధ్యకాలంలో పెట్రోల్, డీజిల్ పెంచడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజలపైన ఆర్థిక భారం వేస్తుందని దీని వలన ఆర్థిక సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్ లు తీసుకురావడం, వ్యవసాయంలో విద్యుత్ చట్టం, ప్రజా వ్యతిరేక సంస్కరణలు తీసుకురావడం, ఉపాధి హామీ పథకాలు పేరు మార్పు , బడ్జెట్ తగ్గించి ఈ పథకం నిర్వీర్యం చేయాలని చూస్తుందని ఎద్దేవ చేశారు. నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తాను మాట ఇచ్చి మోసం చేశారని అన్నారు. కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, జిల్లా నాయకులు ఆది, మండల కార్యదర్శి వర్గ సభ్యులు రవి ప్రసాద్, చిన్నంబాయి మండల కన్వీనర్ వెంకటేష్, సిపిఎం పార్టీ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు.

## వాసురం తండా మంచి నీటి సమస్య త్వరలోనే పరిష్కరిస్తాం

**- మిషన్ భగీరథ ఏ.ఈ.నరేష్**

**ఖిల్లా ఘనపురం 18, మే, (జనంసాక్షి):** వాసురం తండా గ్రామ మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా వాటి పైపు లైన్‌లను ఏ.ఇ.నరేష్ పరిశీలించడం జరిగింది మంచి నీటి సరఫరా నిత్యం పైపులు పగలడం గ్రామస్తులకు నీరు అందకపోవడం తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భంగా స్థానిక సర్పంచ్ విజయ రవి నాయక్ అభ్యర్థన మేరకు సోమవారం మిషన్ భగీరథ మండల ఏ ఈ నరేష్ వాసురం,దేవ బండా తండా మంచి నీటి ట్యాంక్‌లకు ఉన్న పైపులైన్‌లను పరిశీలించి ఎక్కడ పైపు లైన్ తరచూ పగలడం లీకేజీలు కావడం జరుగుతున్నాయో అక్కడ మరమత్తులు చూపిస్తామని స్థానిక గ్రామస్థులకు మంచి నీటి సమస్య రాకుండా చేస్తామని ఏఈ.నరేష్ తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ విజయ రవి నాయక్, తదితరులు ఉన్నారు.

## జడ్చర్లలో మున్సిపల్ కమిషనర్ సుడిగాలి పర్యటన





**జడ్చర్ల, మే 18 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్ విస్తృతంగా పర్యటించారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో సానిటేషన్ (శుభ్రత) పనులను, స్థానిక పార్కులను స్వయంగా పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి, వ్యర్థాల నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది నిరంతరం శ్రమించాలని, పారిశుధ్య పనుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని కమిషనర్ హెచ్చరించారు. పర్యటన అనంతరం కమిషనర్ జిల్లా కలెక్టర్‌ని, అలాగే అడిషనల్ కలెక్టర్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, పురపాలక సంఘం పరిధిలోని సమస్యలను వారికి వివరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయానికి ఆనుకుని ఉన్న రోడ్డుపై వెలిసిన ఆక్రమణను కమిషనర్ స్వయంగా దగ్గరుండి తొలగింపజేశారు. రహదారులను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రోడ్లపై నిర్మాణాలు చేపడితే సహించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సైక్లింగ్ క్రీడా అభివృద్ధికి నా వంతు కృషి

**- జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా మ్యాకల శ్రీనివాసులు**



**ఉర్కొండ మే 18, (జనంసాక్షి) ;** జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా ఉర్కొండ మాజీ సర్పంచ్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మ్యాకల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా క్రీడాకారులకు చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గాల సభ్యులతో జరిగిన సమావేశంలో మ్యాకల శ్రీనివాసులు ను జిల్లా చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మ్యాకల శ్రీనివాసులు ఎన్నిక పట్ల మండలంలోని పలు గ్రామాల మిత్రులతో పాటు క్రీడాకారులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ నాయక్, తో పాటు రాష్ట్ర, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి : సీఐ శివశంకర్



**నారాయణపేట మే 18(జనంసాక్షి):** బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని నారాయణపేట సిఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం సాయంత్రం ముస్లిం మత పెద్దలు, ఖురేషి సంఘ సభ్యులు స్లాటరింగ్ హౌస్ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగను పరస్పర సామరస్య వాతావరణంలో, ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. చట్ట నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ముఖ్యంగా ఆవు లు,దూడలను వధించడం పూర్తిగా నిషేధ మని స్పష్టం చేశారు. వెటర్నరీ వైద్యుల ధృవీకరణ పత్రం (సర్టిఫికేట్) ఉన్న పశువులను మాత్రమే వధించాల్సిందిగా సూచించా రు.అలాగే ఎటువంటి అను మతులు లేకుండా గోవులను రవాణా చేయరాదని హెచ్చ రించారు. అక్రమ రవాణా,చట్టవ్యతిరేక కార్యకలాపాల పై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.జిల్లా కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతిఒక్కరూ పోలీసులకు సహ కరించాలని కోరారు.సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు, సందేశాలు పంపరాదని, అలాంటి చర్యలపై సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ప్రజలందరూ పరస్పర గౌరవ భావంతో పండుగను ఆనందంగా జరుపుకొని జిల్లాలో శాంతి భద్రతలను కాపాడాలని అధికారులు కోరారు.

## ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు



**మల్దకల్ మే 18 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం జనగణన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్నారు. మల్దకల్ మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో వివరాల సేకరిస్తున్నారు.ఇందులో భాగంగా ఎన్యూమరేటర్ రాజ్‌కుమార్ ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ఇదివరకే మొబైల్‌లో వివరాలు నమోదు చేసిన వారు ఎన్యుమరేటర్లకు అట్టి వివరాలను మొబైల్ ద్వారా అందజేస్తున్నారు. దీంతో వారికి సర్వే సులువుగా మారింది. కొంత మంది మొబైల్‌లో వివరాలు సేకరించకపోవడంతో ఇంటి యజమానులను 32 ప్రశ్నలు వేసి వివరాలు సేకరిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. సోమవారం మండల కేంద్రంలోని సీనియర్ జర్నలిస్టు ముకుందరావు ఇంటి వద్ద సర్వేను చేపట్టారు.

## ఉపాధి కూలీలకు ముఖ హాజరు తప్పనిసరి

**- ఎంపీడీవో ఈసం కృష్ణయ్య**



**వెల్దండ మే 18 (జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని కంటోనిపల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగినది. గ్రామ పరిధిలోని ధనకుంటలో పూడికతీత పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలకు ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. ప్రతి రోజూ ఉ. 6.00 గంటల వరకు పనికి వచ్చి కొలతల ప్రకారం పని ముగించుకొని త్వరగా ఇంటికి వెళ్ళుటకు సూచనలు చేయడం జరిగినది. ఉపాధి కూలీలకు ముఖ హాజరు తప్పనిసరిగా కంప్లీట్ చేయుటకు మేట్ కు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్శనలో సర్పంచ్ మమత, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ ఈశ్వర్ జీ, ఫయాజ్, పంచాయతీ కార్యదర్శి, శ్రీ ఆంజనేయులు, మేట్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కళాకారులకు సర్పంచ్ ఆర్థిక సాయం

**వెల్దండ మే 18 (జనంసాక్షి) :**

వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామంలో శుక్ర, శని,ఆదివారాల్లో శ్రీ మల్లికార్జున నాటకాన్ని కళా నాట్య మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ నాటక ప్రదర్శనను రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ గ్రామ ప్రజలతో కలిసి వీక్షించారు. అనంతరం నాటకంలోని పాత్రధారులకు సర్పంచ్ తన వంతుగా రూ. 15 వేల రూపాయలు ప్రోత్సాహక నగదును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని వీధి నాటకాల వలన ఆధ్యాత్మికత, భక్తి, సాంస్కృతిక వారసత్వం, నైతిక విలువలు, వినోదం, ఉల్లాసం, నాటక ప్రదర్శన సమయంలో గ్రామస్తులు అందరూ ఒకచోట చేరడం వల్ల ప్రజల మధ్య సత్సంబంధాలు సామాజిక ఐక్యతకు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శారద బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు మార్కండేయుడు, ఎగిరిశెట్టి శివ, వావిళ్ళ కొండల్ యాదవ్, ఉడుత శివ యాదవ్, మహేష్, శ్రీకాంత్, దశరథం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎక్కే వెంకటేష్

**- హర్షం వ్యక్తం చేసిన పార్టీ నాయకులు, గ్రామస్తులు**



**రేవల్లి, మే 18 (జనంసాక్షి):** ఉమ్మడి గోపాల్ పేట మండలం వ్యవసాయ మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్‌గా తల్పునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్కే వెంకటేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలు టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఉమ్మడి మండలానికి గ్రామ నాయకులను చైర్మన్‌గా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యే మేఘారెడ్డికి, సీఎం రేవంత్ రెడ్డికి ఎక్కే వెంకటేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా ఈదమ్మ గుడి బస్తి హిందూ సమ్మేళనం


**- ప్రతి ఒక్కరూ ఐక్యతగా హిందువులు మెలగాలి**




**నాగర్ కర్నూల్, మే 18 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గుడి కాలనీలో సోమవారం నాడు జరిగిన ఈదమ్మ గుడి బస్తి హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఓం భారత్ శక్తి పీఠం వ్యవస్థాపకులు గురూజీ భారత నంద మహారాజ్ ముఖ్య వక్తగా విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లకంటి భాను ప్రకాష్ రావు కార్యదర్శి గుళ్ళ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు తిమ్మాజిపేట పాండు, కొత్త గంగాధర్, ముమ్మడి విజయలక్ష్మి, హాజరై ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం హిందూ ఐక్యతకు సూచిక అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మేళన కమిటీ సభ్యులు శివ, సుభాష్, లక్ష్మీనారాయణ, శేఖర్ బాబు, అంజి, శ్రీను, అనిల్, నిఖిల్, వినయ్, నాగరాజు, రవి, వేలాదిగా హిందువులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సన్మార్గంతో భగవంతుడి సేవలో తరించాలి

**- స్వామి విద్యా సింధు మాధవ తీర్థులు**



**నారాయణపేట మే 18(జనంసాక్షి):** ప్రతి ఒక్కరు దైనందిన కార్యక్రమాలతో పాటు సన్మార్గంలో నడిచి భగవంతుడి సేవలో తరించాలని బెంగళూరుకు చెందిన స్వామి విద్యా సింధు మాధవ తీర్థులు అన్నారు. అధిక మాసాన్ని పురస్కరిం చుకొని సోమవారం నారా యణపేట లక్ష్మీ నరసింహ సహిత రాఘవేంద్ర స్వామి ఆలయంలో భాగవత సప్త కార్యక్రమం ప్రారంభం నిర్దే శించి స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ఏడు రోజులపాటు ఉదయం సాయంత్రం స్వామీజీ అనుగ్రహ భాషణం చేస్తారు. మధ్యాహ్నం శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాలకు సంస్థాన పూజ స్వామీజీ నిర్వహించారు. కార్యక్రమంలో యజ్ఞ నారాయణ పురోహిత్, జోషి రఘు ప్రేమాచారి రాఘవేంద్ర సేవాసమితి సభ్యులు నరసింహ చారి, శక్తిపీఠం స్వామి శాంతానందా యజుర్వేద స్మార్త పండితులు విద్వాన్ విభావసు పురోహిత్, విద్వాన్ ధీరజ్ ప్రహ్లాద తదితరులు ఉన్నారు.

# వ్యాయామాలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం

**- మానసిక ప్రశాంతత, ఆరోగ్యం,ఓర్పు, సహనం పెంపు**
**- 18 నుండి 23 వరకు ఘనంగా యువజన క్రీడా మరియు పర్యాటక వారోత్సవాలు**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 18 (జనంసాక్షి):** వ్యాయామాలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం... ప్రశాంతత నెలకొంటుందని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా... యువజన, క్రీడల మరియు పర్యాటక వారోత్సవాల సందర్భంగా.. జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యం లో మెదక్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ స్టేడియం వరకు నిర్వహించిన 5కే రన్ ను అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తో కలిసి లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌లి జెండా ఊపి ప్రారంభించారు. ధ్యాన్చంద్ చౌరస్తా వరకు సాగిన ఈ రన్ అనంతరం... నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడానికి, పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు స్థానిక పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించడానికి క్రీడా మరియు పర్యాటక వారోత్సవాలను జిల్లా మండల స్థాయిలలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. మెదక్ జిల్లాలో చూడ చక్కని పర్యాటక ప్రాంతాలకు నెలవుగా. టూరిజం స్పాట్ గా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల సహకారంతో జిల్లా పాలనను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ముఖ్యంగా యువత దైనందిక జీవితంలో మానసిక, శారీరక, ఆరోగ్యానికి, పరిరక్షణకై అందరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ...ప్రతీ రోజూ వాకింగ్, రన్నింగ్ ప్రక్రియ..మన శారీరక ఓర్పును, మానసిక దృఢత్వాన్ని పరీక్షించే ఒక గొప్ప క్రీడాంశమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ ఇంత ఘనంగా 5కే రన్ కార్యక్రమం నిర్వహించినందుకు యువజన క్రీడల నిర్వహణ శాఖ యంత్రాంగాన్ని అభినందించారు. యువత జట్టుగా క్రీడలలో పాల్గొనడం ద్వారా స్నేహభావం పెంపొందడంతో పాటు ఈర్ష్యా ద్వేశాలను పక్కనపెట్టి క్రమశిక్షణ గల జీవనశైలి వారికి అలవరుతుందని క్రీడాకారులకు నెలవు అనే నినాదంతో క్రీడాకారులకు క్రీడలలో తర్ఫీదునిస్తూ మండల జిల్లా రాష్ట్రస్థాయిలలో మెదక్ జిల్లా క్రీడాకారులు రాణిస్తున్నారంటే దానికి నిదర్శనం వ్యాయామ ఉపాధ్యాయులేనని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి మధు సూదన్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సుమారు 300 లకు పైగా పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదును చట్ట ప్రకారం పరిశీలిస్తాం

**- ప్రజావాణిలో వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 18 (జనంసాక్షి):** ప్రతి ఫిర్యాదును చట్ట ప్రకారం పరిశీలిస్తామని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారునితో స్వయంగా మాట్లాడి సమస్యల వివరాలు తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదులపై సంబంధిత ఎస్‌హెచ్‌వోలతో ఫోన్‌లో మాట్లాడి వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్ట ప్రకారం ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయని, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరుగుతోందని తెలిపారు.

# నాగర్ కర్నూలులో కాకతీయ హై స్కూల్ విద్యార్థుల ఘన విజయం

**- ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అభినందనలు తెలిపారు**




**నాగర్ కర్నూల్, మే 18 (జనంసాక్షి):** నాగర్ కర్నూలు పట్టణంలోని కాకతీయ హై స్కూల్ (నియాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్) విద్యార్థులు ఐఐటి మెయిన్స్ మరియు టీఎస్ ఇఎపిసెట్ పరీక్షలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్ర స్థాయిలో కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గత కొన్ని సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా ఒకే పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు 99 పర్సంటైల్‌కు పైగా సాధించి రికార్డు సృష్టించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించి నాగర్ కర్నూలు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అలాగే పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 18 (జనంసాక్షి):** ప్రజావాణిలో చేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 101 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.ప్రజావాణిలో భూభారతి 52, ఇందిరమ్మ ఇల్లు ఎనిమిది పెన్షన్లు 9 ఇతర 32 దరఖాస్తుల స్వీకరించారు. ప్రజలు నుండి స్వీకరించిన సమస్యల దరఖాస్తులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున నాటకానికి తగుళ్ల కొండల్ యాదవ్ తనవంతు ప్రోత్సాహకం

**వెల్దండ మే 18 (జనంసాక్షి):** వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున నాటకాన్ని పోతేపల్లి గ్రామ కళా నాట్య మండలి ఏర్పాటు చేశారు. ఈ నాటక ప్రదర్శనను లిపోతేపల్లిగ్రామ సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్‌లి వీక్షించారు. అదేవిధంగా ఈ కళానాట్యమండలికి15,000రూ/–లి విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ గారు మాట్లాడుతూ, మల్లికార్జున నాటకం వంటి సంప్రదాయ కళారూపాలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ, కొత్త తరాలకు ఆధ్యాత్మిక విలువలను చేరవేస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో లివార్డ్ మెంబర్స్ & కళా నాట్యమండలి, గ్రామ ప్రజలులి తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తికి ఘన స్వాగతం




**కోహెడ మే 18 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన మున్నురుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులై మొదటిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా మండలం లోని శనిగరం స్టేజ్ వద్ద బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ మున్నూరు కాపు కన్వీనర్ వెంకటేశ్వర్లు, కూరెళ్ళ మాజీ ఎంపీటీసీ బండారి బాలరాజ్, శనిగరం మాజీ సర్పంచ్ కర్ర రవి, బత్తిని వెంకన్న, వేల్పుల వెంకటస్వామి, చిట్యాల రాయమల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుపై చెత్తాచెదారంతో దుర్వాసన



**చిన్నశంకరంపేట, మే18 (జనంసాక్షి):** చిన్నశంకరంపేట మండలం లోని అంబాజీపేట గ్రామ రోడ్డు సమీపంలో చెత్తాచెదారం నిండిపోయింది. ఈ రోడ్డుపై రైతులు ప్రజలు వెళ్లాలంటే ముక్కు మూసుకొని దుర్వాసనను భరించుకొని వెళుతున్నట్లు అక్కడి ప్రజలు రైతులు తెలిపారు. గ్రామ పంచాయతీ చెత్త బండి ఉన్నప్పటికీ తడి పొడి చెత్త డంప్ యార్డ్లో వేయ వలసి ఉన్న పారిశుద్ధ్యపు కార్మికులు అధికారులు పట్టించుకోకుండా రోడ్డు పక్కన పార పోస్తున్నారని తెలిపారు. పొలాలకు వెళ్లాలంటే ఈ రోడ్డుపై వెళ్లాలి. రైతులు ప్రజలు ఈ దుర్వాసన భరించడం లేదని గ్రామపంచాయతీ సెక్రటరీకి అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోకపోవడం లేదని ఇట్టి విషయంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించిన ఫలితం లేదని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని చెత్తాచెదా రాన్ని తొలగించి డంప్ యాడ్ కు తరలించాలని కోరుతున్నారు.

దివ్యాంగులు

# ఆత్మస్థైర్యం తో పట్టుదలతో చదివి గొప్పస్థాయికి ఎదగాలి

**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**
**- దివ్యాంగుల విద్యార్థులకు వీల్ చైర్స్, వినికిడి పరికరాలు పంపిణీ**



**సంగారెడ్డి టౌన్ మే 18 (జనంసాక్షి) :** ఆత్మస్థైర్యంతో పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన ఎంతో మంది దివ్యాంగులు ప్రపం చానికి ఆదర్శంగా నిలిచారని టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి పట్టణంలోని సంజీవ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ సమగ్రశిక్ష, హాలీ మైకో ఆధ్వర్యంలో దివ్యాంగుల విద్యార్థులకు వీల్ చైర్ పంపిణీ కార్యక్రమానికి టీజీ ఐఐసీ. చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై. దివ్యాంగ విద్యార్థులకు వినికిడి పరికరాలను, వీల్‌చైర్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కౌన్సిలర్ లు సంగీతా మహేష్, యశోద, పార్టీ నాయకులు లక్ష్మణ్ విద్యాశాఖ అధి కారులు ,తదితరులు పాల్గొన్నారు.



# సెల్ టవర్ పనులు నిలిపివేయ్యాలి



మెదక్, మే 18 (జనంసాక్షి): గృహాలు వద్ద జనాల మధ్య సెల్ టవర్ పనులు జరుగుతున్నాయని వేంటనే టవర్ పనులు నిలిపి వెయ్యాలని మెదక్ మున్సిపాలిటీలోని మొదటి వార్డు ప్రజలు జిల్లా కలెక్టర్ కు జాయింట్ కలెక్టర్ కు ఔరంగాబాద్ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద యువకులు కిరణ్ కుమార్, ఇసాక్ చాంద్, పాషా స్వామి,అలాగే ఔరంగాబాద్ ప్రజలు మీడియాతో మాట్లాడుతూ మా యొక్క కాలనీలో సర్వే నెంబర్ 204 లో జియో సెల్ టవర్ కంపెనీ టవర్ ను నిర్మాణం జరుగుతుందని జరుగుతుందని ఈ విషయమై ప్రజావాణి కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేశామని చెప్పారు. టవర్ వల్ల పరిసర ప్రాంతాలకు దగ్గర ఒక్క 50 మీటర్ ల లోపే నిర్మించడం జరిగుతుందని ఇంతకు ముందు ఈ యొక్క సెల్ టవర్ నిర్మాణం చేపట్టారు. దీనిని అడ్డుకోవాలని మేము మెదక్ మున్సిపల్ కమిషనర్ కు హవేలి ఘనపూర్ ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశామని దానితో ఆ పనిని ఆపివేయడం జరిగింది. మరలా ఇప్పుడు అదే జియో టవర్ ను నిర్మించడం చేస్తున్నారు. ఈ యొక్క టవర్ మా కాలనీ నివాసుల మధ్యలో ఉండటం వలన టవర్ నుండి వచ్చే ప్రమాదకరమైన ఎలక్ట్రో మాగ్నటిక్ రేడియేషన్ వలన చుట్టూ ప్రక్కల ఉండే ప్రజలకు, చిన్న పిల్లలకు వృద్ధులకు ఎంతో ప్రమాదకరమని ఎట్టి పరిస్థితులు అనుమతులు ఇవ్వద్దని విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**- వీరన్నపేట మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి**



చేర్యాల మే 18, (జనంసాక్షి): సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని వీరన్నపేట మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి, వీరన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూర్న శ్రీకాంత్ అన్నారు. వీరన్నపేట గ్రామానికి చెందిన ముసిని సంధ్యారాణి భర్త సుధాకర్ గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో అయిన ఖర్చులను చూసి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని కాంగ్రెస్ నాయకులు సిఎంఆర్ఎఫ్‌కి పంపించగా 32 వేల రూపాయల చెక్కు మంజూరు కావడంతో సోమవారం చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ అనేది నిరుపేదలకు వరం, ఈ పథకం ద్వారా ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారు అని తెలిపారు. ఈ సహాయం అందడానికి కృషిచేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం కు బాధిత కుటుంబం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు పొన్నబోయిన ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు కొండాపురం మధు, పాల్గొన్నారు.

# ఎట్టకేలకు దొంగ అరెస్ట్

**- 10 దొంగతనాలు చేసిన నిందితుడు**
**- భారీ మొత్తంలో నగదు బంగారు వెండి స్వాధీనం**




నారాయణపేట జిల్లా బ్యూరో మే 18(జనం సాక్షి): మక్తల్ ,మరికల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడిని ఎట్టకేలకు మక్తల్ పోలీసులు అరెస్ట్ చేసి, భారీ మొత్తంలో నగదు, బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నారాయణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో మక్తల్ ఎస్ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపేట క్రాస్ రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ద్విచక్ర వాహనంపై వచ్చిన వ్యక్తి పోలీసులను చూసి అనుమానాస్పదంగా బైక్‌ను వదిలేసి పారిపోవడానికి ప్రయత్నించాడని తెలిపారు. ఎస్ఐ సిబ్బంది వెంటాడి అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని పేరు కర్రెం సూర్యనారాయణ, తిమ్మప్ప ,తిప్పి, సూర్య మక్తల్ అంబేద్కర్ కాలని వాసి అని తెలిపారు.మక్తల్ లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా మంకీ క్యాప్, దొంగతనాలకు ఉపయోగించిన పని ముట్లు, చోరీ చేసిన ఆస్తికి సంబంధించిన వివరాలు లభించాయన్నారు.నిందితుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నాడు. సోషల్ మీడియా ప్రభావంతో గత ఏడాది కాలంగా మక్తల్ ప్రాంతంలోని షాపులు, వైన్ షాపులు, తాళర్ కట్టర్, భారీ సుత్తి, కట్టింగ్ ప్లేయర్స్, స్క్రూడ్రైవర్లు వంటి పనిముట్లతో షట్టర్ల తాళాలు, తలుపులు పగులగొట్టి నగదు, బంగారం, వెండి ఆభరణాలు చోరీ చేసేవాడన్నారు.గత సంవత్సరం మే నెల నుంచి ఇప్పటివరకు మొత్తం 10 దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు.వీటిలో 9 కేసులు మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధి లో కాగా,1 కేసు మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైందన్నారు.నిదితుడు ఇప్పట్ వరకు 9,28,000 నగదు, 2 తులాలు బంగారం,3 కిలోలు వెండి,7,200విలువైన 2 బాటిళ్లు ,,సిగరెట్లుమొత్తం 12, 12,000 దొంగలించాడని స్వాదీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

**ప్రజలకు ఎస్పీ సూచనలు...**


ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార సంస్థలకు బలమైన తాళాలు ఏర్పాటు చేసుకోవాలని, ముఖ్యంగా వ్యాపారులు తమ దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ వినీత్ సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసులను ఛేదించి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రాలు , రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్పీ మహేష్, మక్తల్ సీఐ కె. రాంలాల్, ఎస్ఐ లు వై. భాగ్యలక్ష్మి రెడ్డి, పురుషోత్తం, విజయ్ భాస్కర్, శంకరయ్య పి సి లుఅశోక్,నరేష్

# ఘనంగా శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు



మెదక్, మే 18, (జనంసాక్షి): ఈ జాతర ఉత్సవాలలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బోనం ఎత్తుకున్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలని అన్నారు. నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఐక్యత, సోదర భావం పెంపొందించడంలో జాతర ఉత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జాతరను జరుపుకోవడం సంతోషకరమన్నారు. రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ జాతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పద్మ దేవేందర్ రెడ్డికి మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు ఎం. అంజగౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య,, గ్రామ పార్టీ అధ్యక్షుడు సత్య గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ బండామీది దుర్గయ్య, మాజీ సర్పంచ్ గట్టయ్య, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, మాజీ సర్పంచ్ అశోక్, ముష్టి పెద్ద గంగయ్య,, రాజల్ పేట గట్టయ్య మంగలి ఆంజనేయులు, శాకానోళ్ల అంజయ్య,, శ్రీధర్ రెడ్డి,,మెదక్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎంబిపూర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదుకు మరొక బస్సును నడిపించాలి



చేర్యాల మే18 (జనంసాక్షి): జనగామ డిపో నుండి దూల్మిట, చేర్యాల మీదుగా నాగపురి నుండి ఉదయం హైదరాబాదుకు ఒకే ఒక బస్సు ఉండడం వల్ల హైదరాబాద్ వెళ్లి 3.30 గంటలకు తిరిగి వస్తుందని ఈ ఒక్క బస్సు వల్ల ప్రయాణికులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల పరిధిలోని శభాష్ గూడెం,నాగపురి సిపిఎం నాయకులు తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బందలు కలుగకుండా చేర్యాల నుండి కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి, శభాష్ గూడెం,నర్సాపూర్, చాట్లపల్లి, వట్టిపల్లి, మునిగడప, జగదేవ్‌పూర్ మీదుగా ప్రజ్ఞాపూర్ నుండి హైదరాబాద్‌కు మరొక బస్సును నడిపించాలని జనగామ బస్ డిపో మేనేజర్‌కు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శభాష్ గూడెం, నాగపురి సిపిఎం నాయకులు మోకు దేవేందర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, ఇస్మాయిల్, నాగపురి కనకయ్య, దాసరి కనకయ్య,డి. కొమురయ్య, డి.రమేష్, గంధాల బాలు, యు.మహేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు

# కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి ఘన స్వాగతం



బెజ్జంకి, మే 18 (జనంసాక్షి): మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తొలిసారిగా కరీంనగర్‌కు విచ్చేసిన సందర్భంగా బెజ్జంకి క్రాసింగ్ వద్ద మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని,అందులో భాగంగానే తనపై విశ్వాసంతో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారని అన్నారు.తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు,ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘ నాయకులు,కులబాంధవులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి ఘన స్వాగతం,

# విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని - అదనపు కలెక్టర్



గద్వాల నడిగడ్డ, మే 18 (జనం సాక్షి); విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, యోగ, వ్యాయామం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా యువజన, క్రీడల, టూరిజం శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూత్, టూరిజం వీక్ సెలబ్రేషన్స్ ను సోమవారం గద్వాల ఇండోర్ స్టేడియం వద్ద ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ నర్సింగరావు 5కె, 2కె మారథాన్, వాక్ థాన్, హెరిటేజ్ వాక్ లను జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ ప్రధాన రహదారుల మీదుగా నిర్వహించిన ఈ వాక్ లో విద్యార్థులు, క్రీడాకారులు, యువత, వ్యాయామ ఉపాధ్యాయులు, పలువురు విశ్రాంత ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే వివిధ శాఖల ఆధ్వర్యంలో సంబంధిత వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని మరింత పకడ్బందీగా అమలు చేయాలి

**- ప్రజలకు మరింత చేరువలో డివిజన్ కార్యాలయాల్లో ప్రజావాణి**
**- రాష్ట్రస్థాయి ప్రజావాణి ప్రాజెక్టు కో- ఆర్డినేటర్ రాకేష్ రెడ్డి**






**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 18 (జనంసాక్షి):** ప్రజావాణిని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజలకు చేరువలో డివిజన్ కార్యాలయంలో ప్రజావాణి పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా డివిజన్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్నీ సందర్శించారు. అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో ప్రజావాణి బలోపేతంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమానికి మరిన్ని కౌంటర్లు పెంచాలని, ప్రజావాణి లో కొన్ని చిన్నచిన్న మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయాలన్నారు. ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిష్కారం లో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ప్రజావాణి అధికారి శృతి నాయక్ , అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఓ ఎల్లయ్య, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# యువ టూరిజం క్లబ్స్ కార్యాచరణపై పోస్టల్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 18 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల నేపథ్యంలో...పర్యాటకశాఖ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా... సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ హల్‌లో...99 రోజుల కార్యచరణ ప్రణాళికను, యువ టూరిజం క్లబ్స్ కార్యచరణ పైన రూపొందించిన పోస్టర్ ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా... మే 18 నుండి 23 వరకు పర్యాటక వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ఈ వారోత్స వాల లో భాగంగా...తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వం, పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంగా కొనసాగుతాయన్నారు. ఈ ఆరు రోజులపాటు జిల్లాలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద హెరిటేజ్ వాక్‌లు, స్వచ్ఛత కార్యక్రమాలు, సెమినార్లు, నిర్వహించనున్నారన్నారు పాఠశాలలో, కళాశాలలో పర్యాటక అవగాహన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే విధంగా యువ టూరిజం క్లబ్స్ ఏర్పాటు,పర్యాటక అవగాహన సదస్సులు నిర్వహించి..విద్యార్థులను జూనియర్ టూరిజం అంబాసిడర్లుగా నామినేట్ చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ, అంబదాస్ రాజేశ్వర్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కష్టాలు తీర్చే
# కల్పవల్లి కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి

**- విజయాల ప్రదాత.. శ్రీ బంగారు మైసమ్మ దేవత**
**- ఆధ్యాత్మిక కేంద్రంగా అలరారుతున్న శ్రీ బంగారు మైసమ్మ ఆలయం**

**జడ్చర్ల, మే 18 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత విజయాలను చేకూర్చే తల్లిగా విరాజిల్లుతోంది. కావేరమ్మపేట ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన వెలసిన శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ, వారి పాలిట కొంగుబంగారంగా నిలుస్తోంది.



**ప్రయాణికులకు రక్షాకవచం :**
జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు ఇక్కడ ఆగి అమ్మవారిని దర్శించుకుని, తమ ప్రయాణం సుఖరూపంగా సాగాలని వేడుకుంటారు. రహదారి వెంట వెళ్లే ప్రతి ఒక్కరిని చల్లగా చూస్తూ, ప్రమాదాల బారి నుండి కాపాడే రక్షాకవచంగా అమ్మవారికి ఎంతో పేరుంది.

**సుఖశాంతులు.. వైవాహిక సౌఖ్యం :**
అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి అన్ని విధాలా సుఖశాంతులు, సంతోషకరమైన వైవాహిక జీవితం సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఈ ఆలయాన్ని దర్శించుకోవడం వల్ల ఇంట్లో కలహాలు తొలగిపోయి, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని, మానసిక ప్రశాంతత లభిస్తుందని నమ్ముతారు.

**విజయాల ప్రదాత.. లక్ష్యాల సాధన:**
ముఖ్యంగా యువత తమ జీవిత లక్ష్యాలను సాధించి, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో విజయాలు పొందడంలో అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉంటాయని ప్రగాఢంగా విశ్వసిస్తారు. అపరిమిత శక్తులు కలిగిన శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతను కొలిచిన వారికి కష్టాలన్నీ తొలగిపోతాయని స్థానికులు చెబుతున్నారు.

# శ్రీ బీరప్ప కామరతి, చౌడలమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

**- దేవాలయాలకు 50000/- రూపాయలు విరాళం అందజేత**



**సిద్దిపేట, మే 18 (జనంసాక్షి):** సిద్దిపేట పట్టణ ఏన్సాన్పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ బీరప్ప కామరతి ఒ చౌడాలమ్మ కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో లివంగ రాజేశ్వర్ రెడ్డిలి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ కులస్తులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అలాగే ఆలయ అభివృద్ధి పనుల కొరకు తనవంతు సహాయంగా రూ.50000/- యబై వేల రూపాయలను యాదవ కురుమ సంఘ సభ్యులకు విరాళంగా అందజేశారుఈ సహాయానికి సంఘ సభ్యులు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యాదవ కురుమ సంఘ నాయకులు, మహిళలు, యువతతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శాసనసభ స్పీకర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



**మునిపల్లి, మే 18 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్-మునిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాదులోని స్పీకర్ నివాసంలో కలిశారు.

# మునిపల్లిలో ఆధార్ నమోదు కేంద్రం



**మునిపల్లి మే18 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన మునిపల్లి లో సోమ వారం ఆధార్ నమోదు కేంద్రం స్థానిక సర్పంచ్ సౌందర్య నరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆధార్ నమోదు తోపాటు మొబైల్ నంబర్ అప్డేట్, చిరునామా మార్పు, బయోమెట్రిక్ అప్డేట్ వంటి సేవలను గ్రామంలోనే సులభంగా పొందవచ్చని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ సేవలను త్వరితగతిన పొందాలని సూచించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరు గైన సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధికారులు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులను పరిశీలించిన ఎంపీడీవో క్రాంతి కుమార్

# కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన పేట సర్పంచ్ జంగం రేణుక



**పెద్ద శంకరంపేట, మే 19 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండలంలోని శంకరంపేట గ్రామంలో సోమవారం ఎంపీడీవో క్రాంతి కుమార్, సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్‌తో కలిసి ఈజీఎస్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కార్మికుల హాజరు, పని ప్రదేశంలో కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పని చేస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకట రాములు, టీఏ మోహన్, ఎఫ్ఏ రమేష్, ఆశ వర్కర్లు,నాయకులు జంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్‌పై అక్రమ బిల్లుల ఆరోపణలు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే18(జనంసాక్షి):**
నాగర్‌కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని మారెడు మాన్ దిన్నె గ్రామపంచాయతీలో అక్రమ బిల్లుల వ్యవహారం కలకలం రేపుతోంది. గ్రామ ఉపసర్పంచ్ గన్నోజు రామ్మోహన్ సోమవారం ప్రజావాణిలో సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తూ, మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ రావు గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేసేందుకు తప్పుడు బిల్లులు సృష్టించారని ఆరోపించారు. ఉపసర్పంచ్ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామపంచాయతీలో గతంలో ఉపసర్పంచిగా పనిచేసిన శ్రీధర్ రావు పదవీకాలం ముగిసిన అనంతరం కూడా 2024-2025 సంవత్సరానికి సంబంధించిన పనులు చేసినట్టుగా నకిలీ బిల్లులను రిజిస్టర్ నోట్ ఫైల్‌లో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చర్చనీయాంశంగా మారింది. సంబంధిత అధికారులు విచారణ జరిపి నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో టూరిజం కు మహర్దశ : జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ





**వీపనగండ్ల మే 18, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 18 నుండి 23 వరకు నిర్వహించనున్న టూరిజం వారోత్సవాలకు సంబంధించిన టూరిజం గైడ్ పోస్టర్స్‌ను జిల్లా పర్యాటక అధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆహారంలో టూరిజంకు మహర్దశ ఉందని అన్నారు. పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రజలకు చేరవేయడం, స్థానిక పర్యాటక కేంద్రాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## తిలా పాపం తలా పిడికెడు



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 18 (జనంసాక్షి):** గద్వాల జిల్లా లో షెడ్యూల్డ్ కులాల కు చెందిన వారికి స్వయం ఉపాధి కల్పనకు పాడి పశువులు పంజాబ్ రాష్ట్రంలో కొనుగోలు చేసి పంపిణీ చేశారు అందరూ ఉన్నా అందిందిస్తున్నా కొనుగోలు ప్రదేశాల ఎంపిక అశాస్త్రీయంగా సాంకేతిక అనుభవరాహిత్యం తో పాడిపశువుల లభ్యత పరిగణనలోకి తీసుకోకుండా , నాసిరకం వట్టిపోయిన పశువులు, కమీషన్ల మత్తులో పంపిణీ చేసి పథకం లక్ష్యాలు నీరుగారుస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వము ఈ జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని పనిచేస్తున్నది. 2018 -19 గాను 84 యూనిట్లు 44 మందికి గేదెలను పంపిణీ చేశారు.పాడి పరిశ్రమ ఏర్పాటు కోసం తెలంగాణ ప్రభుత్వం, నాబార్డు (చీూదీూ=ణ) మరియు కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో 50% నుండి 60% వరకు సబ్సిడీ లభిస్తుంది. లబ్ధిదారుల వర్గాన్ని బట్టి (ఎస్సీ, ఎస్టీ, మహిళలు మరియు జనరల్) సబ్సిడీ శాతం ఆధారపడి ఉంటుంది.

19 సంవత్సరం నుంచి ఈ పథకం అమలులో ఉంది. రాష్ట్రంలోని జగిత్యాల, సూర్యాపేట, వరంగల్, ములుగు, జనగాం, కామారెడ్డి, మహబూబా బాద్, సిద్దిపేట, జోగులాంబ గద్వాల, పెద్దపల్లి జిల్లాల్లో మినీ డైరీ పథకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకం కింద ఇప్పటికే 3,590 మంది రైతులు లబ్ధి పొందారన్నారని,ఒక్కో యూనిట్‌లో 2 బర్రెలు ఇవ్వడం జరుగుతుందని,మూడు క్వింటాళ్ల దాణా ఇస్తున్నామన్నారని. ఒక్కో బర్రెకు రూ. 4 వేలు ఇతర అవసరాల కొరకు కలెక్టర్ ద్వారా అందిస్తురని,గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల ఆదాయ పరిమితి విధించినట్లు మార్గదర్శకాల్లో తెలుస్తుంది. సాంకేతికత నైపుణ్యం కలిగిన పశుసంవర్ధక శాఖ నిర్లిప్తంగా వ్యవహరిస్తూ చోద్యం చూస్తుంది.ఇదే విధంగా ఉంటే సొమ్ము వృధా కావడమే కాని అనుకున్న లక్ష్యాన్ని చేరడం అసంభవం.జిల్లా యంత్రాంగం గత అనుభవాలు పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా మేలు జాతి పాడి పశువుల కొనుగోలుకు చర్యలు చేపడితేనే పథకానికి సార్థకత ఏర్పడుతుంది

పోషకాలు గల ఆరోగ్యకరమైన పాలఉత్పత్తి కొంతమంది అనాలోచిత నిర్ణయాలు,పథకం అమలు లొ లోపాలు,వ్యక్తిగత ప్రయోజనాలు పర్యవేక్షణ లోపాలు వెరసి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు.

లబ్ధిదారులకు యజమాన్య పద్ధతులు తెలియజెప్పడం చైతన్యపర్చడం,పశువుల కు నిరంతర సమర్థంగా వైద్య సేవలందించడం కొరకు వివిధ స్దాయిల్లో పశువైద్యశాలలు నెలకొల్పారు కాని అరకొరఅలంకారప్రాయ చికిత్సలు అర్హత లేని వారితో అందుతున్నాయి,సగం వైద్యశాలల్లో వైద్యులు లేరు ఉన్న కొద్దిమంది డాక్టర్లు దీర్ఘకాలిక డిప్యుటేషన్ పై ఇతర శాఖల లో పైరవీలతో అవసరం లేని ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నా పట్టించుకునేనాథులు లేరు.రాష్ట్ర స్దాయి షెడ్యూలు కులాల సంస్థ లో అనుభవజ్ఞులైన సీనియర్ క్యాడర్ పోస్టులో డాక్టర్ స్థాయి ఉద్యోగి డిప్యుటేషన్ నిబంధనలకు విరుద్ధంగా గత 6 ఏళ్లుగా కొనసాగుతున్నారు పర్యవేక్షణ పద్ధతులు సమన్వయ నైపుణ్యాలులేక క్షేత్రస్థాయి పాడిపశువుల పంపిణీ అస్తవ్యస్తంగా కొనసాగుతోంది.పథకం అమలు లో భాగంగా విధిగా ప్రతి లబ్ధిదారుడు కనీసం పావుఎకరం పశుగ్రాసం సాగుచేసేలా నిర్దేశించే వారు కరవయ్యారు.పాడి పశువులు సప్లై చేసిన అనంతరం అలనాపాలనా చేయలేక కనీస ధరలకు సంతలో విక్రయించేస్తున్నారు.ఆర్థికంగా చేయూతనిచ్చి సమాజంలో స్వాతంత్ర్యం గా జీవించాలనే సదుద్దేశంతో వీరికి కల్పించిన రాయితీలు

## నల్లమల్ల అటవీ ప్రాంతంలో విజయవంతంగా మాక్ డ్రిల్

- **అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు మాక్ డ్రిల్**
- **నల్లమల్లలో విపత్తు నిర్వహణపై భారీ స్థాయి మాక్ ఎక్సర్‌సైజ్**
- **ప్రజల రక్షణే లక్ష్యంగా అటవీ ప్రాంతంలో మాక్ డ్రిల్**
- **జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**





**అచ్చంపేట మే 18 (జనంసాక్షి):** వరదలు, విపత్తులు, అటవీ అగ్ని ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై జిల్లా యంత్రాంగం సన్నద్ధతను పరీక్షించే ఉద్దేశంతో సోమవారం నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని రాసమల్ల బావి, వట్టువర్లపల్లి, బ్రహ్మగిరి ప్రాంతాల్లో భారీ స్థాయి మాక్ ఎక్సర్‌సైజ్ విజయవంతంగా నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి (ఐఖీూ) నోడల్ అధికారిగా వ్యవహరించారు. వాస్తవ అగ్ని ప్రమాద పరిస్థితులను పోలిన సన్నివేశాలను సృష్టించి, వివిధ శాఖల మధ్య సమన్వయం, స్పందనా సమయం, రక్షణ చర్యల అమలు సామర్థ్యాన్ని సమగ్రంగా పరీక్షించారు.

జిల్లా యంత్రాంగం విపత్తుల నిర్వహణలో పూర్తిస్థాయిలో సమాయత్తంగా ఉందని మాక్ డ్రిల్ ద్వారా ప్రయోగాత్మకంగా నిరూపితమైంది. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను తలపించాయి. డ్రోన్లు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక శకటాలు, ఇతర అత్యాధునిక సాంకేతిక పరికరాలను వినియోగిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించింది. ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొన్నారు.

మాక్ డ్రిల్‌లో భాగంగా రాసమల్లబావి వద్ద స్టేజింగ్ ఏరియా ఏర్పాటు చేసి సిబ్బంది, వాహనాల రిజిస్ట్రేషన్ మరియు పంపిణీ ప్రక్రియను నిర్వహించారు. అటవీ అంచు ప్రాంతంలో Incident Command Post (ICP) ఏర్పాటు చేసి GIS ఆధారిత మ్యాపింగ్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అటవీ అధికారులతో పాటు అగ్ని నియంత్రణ నిపుణులు పాల్గొని, అటవీ అగ్ని ప్రమాదాల కారణాలు, వాటి వేగంగా వ్యాప్తి చెందే విధానం, అలాగే ముందస్తు జాగ్రత్త చర్యలపై విస్తృతంగా వివరించారు.

వట్టువర్లపల్లి ప్రభుత్వ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రిలీఫ్ & రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి అగ్ని ప్రమాదం వల్ల తరలించబడిన గ్రామస్థులకు సహాయక చర్యలు ఎలా అందించాలో ప్రదర్శించారు. అలాగే స్పందనా బృందాల కోసం క్యాంప్, మెడికల్ ఎయిడ్ పోస్ట్, ట్రయాజ్ సెంటర్ ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సేవల నిర్వహణను పరీక్షించారు.

ఈ డ్రిల్‌లో అటవీ శాఖ, పోలీస్, అగ్నిమాపక, రెవెన్యూ, వైద్య & ఆరోగ్య, రవాణా, రోడ్లు & భవనాలు, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. ఫైర్ టెండర్ల ద్వారా మంటలను అదుపు చేయడం, పోర్టబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా, ఫైర్ లైన్ల నిర్మాణం, గ్రామస్థుల తరలింపు వంటి చర్యలను సమన్వయంతో నిర్వహించారు.

చీఎ-765 పై ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వాహనాల రాకపోకల నిర్వహణను కూడా ప్రదర్శించారు. అటవీ సిబ్బంది భద్రత కోసం Lookouts, Communications, Escape Routes, Safety Zones (LCES) విధానాన్ని కఠినంగా అమలు చేశారు.

మాక్ డ్రిల్ అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని శాఖల పనితీరును అభినందిస్తూ, భవిష్యతులో మరింత వేగవంతమైన స్పందన కోసం సమన్వయ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల సమీప గ్రామాల ప్రజలు, శ్రీశైలం మార్గంలో ప్రయాణించే యాత్రికులు అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే చర్యలను నివారించాలని, పొగ లేదా మంట కనిపించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా అటవీ అగ్ని ప్రమాదాల నియంత్రణలో విభాగాల సమన్వయం, అత్యవసర స్పందన, ప్రజల రక్షణ చర్యల సామర్థ్యాన్ని సమగ్రంగా పరీక్షించినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి గిరిధర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మజిలీస్ పార్టీకి కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : ధర్మాచార్య సంపర్క ప్రముక్ పగుడాకుల బాలస్వామి

- **గోవులను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ చోద్యం చూస్తున్న పోలీసు యంత్రాంగం**
- **పోలీసులను భయభ్రాం తులకు గురిచేస్తున్న ఎంఐఎం నేతలు పట్టించుకోని పాలకులు**



**నారాయణపేట మే 18(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా భాగ్యనగర్ లో గో హత్యలు విపరీతంగా పెరుగుతున్నాయని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కారణమని విశ్వహిం దూ పరిషత్ రాష్ట్ర ధర్మాచా ర్య సంపర్క ప్రముక్ పగడా కుల బాలస్వామి ఆరోపించా రు. ఓటు బ్యాంకు రాజకీయాలకు కక్కుర్తి పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం ఆదేశాలకు తలొగ్గిందని విమ ర్శించారు. ఎంఐఎం ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, కార్పొరేట ర్లు నడిరోడ్డుపై వచ్చి పోలీ సులపైనే దౌర్జన్యం చేస్తున్న ప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత హేయమని ఆయన విమ ర్శించారు.ఈ మేరకు సోమ వారం బాలస్వామి ఓ ప్రకట న విడుదల చేశారు. స్వయం గా రైతు బిడ్డ అయిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిజిపి సి వి ఆనంద్ గోరక్షణలో ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యాధు నిక గోషాలలు నిర్మిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మరి గోవులను విపరీతంగా కోత కు తరలిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని నిలదీ శారు.ముస్లిం అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే ముస్లిం అనే మాటను నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతుడు అవుతున్నాడని ఎద్దేవా చేశా రు. ముస్లింల మెప్పుకోసం హిందువుల గొంతు కోస్తా రా..? అని ప్రశ్నించారు.హిందువుల మనోభావాలు తాకట్టుపెట్టి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. గోరక్ష చట్టాలు అమలు చేయడంలో పోలిస్ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని బాలస్వామి ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీ సులకే సవాల్ సవాల్ చేస్తూ భయభ్రాంతులను సృష్టిస్తు న్న ఎంఐఎం నేతలను కట్టడి చేయడంలో చేతులు ముడు చుకుంటున్నారని విమ ర్శించారు. బక్రీద్ దగ్గర పడు తున్న కొద్దీ వేలాది గోవులు భాగ్యనగర్ పాతబస్తీకి చేరు కున్నాయని, వాటిని కాపాడి గోశాలలకు తరలించాలని పోలీసులను డిమాండ్ చేశారు.నడిరోడ్డుపై పోలీసులను ఎంఐఎం నేతలు భయపెడు తుంటే కూడా స్పందించక పోవడం దారుణం అన్నారు. పైగా గోరక్ష చట్టాలను కఠినం గా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న హిందూ సంస్థల నాయకులపై కేసులు పెట్టడం అత్యంత దారుణం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ సంస్థల నాయకులను భయపెట్టి గోవుల హంతకులకు మద్దతి స్తున్న రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవడం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు పేరుకు మాత్ర మే ఉన్నాయని, ఎక్కడ కూడా ఆవులను పట్టుకోవ డం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం స్పందిం చి అక్కడక్కడ డంపు చేసిన గోవులను వెంబడే విడుదల చేసి గోషాలకు తరలించాలని బాలస్వామి డిమాండ్ చేశారు.

# క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది

**- క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో మే 18 (జనంసాక్షి):**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న యూత్ మరియు స్పోర్ట్స్ వారోత్సవాల సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వనపర్తిలో 2కే రన్ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ 2కే రన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా హాజరై అదనపు ఎస్పీ రాజేష్ మీనాతో కలిసి జెండా ఊపి రన్ ప్రారంభించారు. బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి బస్ డిపో మీదుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు ఈ 2కే రన్ సాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 99 డేస్ ప్రజా పాలనలో భాగంగా యువజన, క్రీడల వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల పట్ల ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తూ, క్రీడల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు ఒక భాగంగా మారాలని సూచించారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉంటే మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటామని, అందరూ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వనపర్తి జిల్లాలో బాక్సింగ్ స్పోర్ట్స్ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏ ఎస్ పి రాజేష్ మీనా మాట్లాడుతూ క్రీడలను అలవాటు చేసుకోవడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫిట్నెస్ కలిగి ఉండాలని తద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోగలమని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న యువజన, క్రీడల వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూత్ , స్పోర్ట్స్ వీక్, టూరిజానికి సంబంధించిన పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. యూత్ , స్పోర్ట్స్ వారోత్సవాల్లో భాగంగా ఈ వారం ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యువజన, క్రీడల







అధికారి తెలిపారు. యువతలో స్కిల్ డెవలప్మెంట్, యూత్ పార్లమెంట్, స్వచ్ఛదనం,పచ్చదనం, వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న యువతకు సన్మాన కార్యక్రమాలు వంటివి వారోత్సవాల రోజువారి కార్యక్రమాల్లో భాగంగా






ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ బాలాజీ నాయక్, అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

## మహిళలు, నిరుద్యోగులు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**-యూబీఐ సామాజిక సేవలు అభినందనీయం**

**-తెలంగాణ రాష్ట్రం దేశానికి మోడల్ గా నిలుస్తోంది**

**-ఆర్ఎస్ఈటిఐ ప్రారంభోత్సవంలో ఎంపీ మల్లు రవి**

**గద్వాల నడిగడ్డ, మే 18 (జనం సాక్షి);**
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను మహిళలు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి అన్నారు. యూబీఐ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా గద్వాలలో ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఈటిఐ ను సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీ మల్లు రవి ప్రారంభించారు. పూజ కార్యక్రమాల అనంతరం శిక్షణ కేంద్రం వివిధ విభాగాలను రిబ్బన్ కట్ చేసి ముఖ్య అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువతకు కుట్టు మిషన్ తో పాటు వివిధ అంశాల్లో బ్యాచ్ లవారీగా శిక్షణ ఇస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడమే కాక కుట్టుమిషన్లను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి సంబంధిత అధికారులు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. ముద్ర, విశ్వకర్మ, పీఎం ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకాల ద్వారా నిరుద్యోగులకు వివిధ బ్యాంకులలో రుణాలు మంజూరు చేస్తున్నందున స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. డెయిరీ, కోళ్ల ఫారం వంటి రంగాల్లోనూ రాణించవచ్చన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా బ్యాంకులు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. మెప్మా, ఐకెపి ఆధ్వర్యంలోనూ స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు పెద్ద ఎత్తున రుణాలు ఇస్తుండడంతో సద్వియోగం చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువత ఆర్థిక ప్రగతికి సహకరిస్తున్న యూబీఐ సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. గద్వాలతోపాటు నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు కూడా గతంలో యూబీఐ సహకరించిందన్నారు. ఆయా జిల్లాల్లో ఆర్ఎస్ఈటిఐ నూతన భవన నిర్మాణాలకు ఎకరా చొప్పున స్థలం



కేటాయించినందున యూబీఐ ఉన్నతాధికారులు బడ్జెట్ మంజూరు చేస్తే వచ్చే ఆరు నెలల్లోనే నిర్మాణాలను పూర్తి చేయవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పథకంతో గృహ అవసరాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తుండడంతో పలు రాష్ట్రాలు స్ఫూర్తి పొంది ఇటువంటి పథకాలను అక్కడ కూడా అమలు చేస్తుండడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే మోడల్ గా నిలుస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆర్ఎస్ఈటిఐ గతంలో ఉమ్మడి జిల్లాల్లోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేదని, ప్రస్తుతం కొత్త జిల్లాలలోనూ ప్రారంభించడం అభినందనీయమన్నారు. కనీసం పదవ తరగతి చదివి 19 నుంచి 50 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగులకు టైలరింగ్, ఎలక్ట్రీషియన్, ఫోటోగ్రఫీ, ప్లంబింగ్, తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నారని భవిష్యత్తులో కంప్యూటర్ ఆధారిత కోర్సులను కూడా నేర్పించేందుకు అవకాశం ఉందన్నారు. శిక్షణ కేంద్రంలో భోజన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నందున



నిరుద్యోగులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. మొదటి బ్యాచ్ లో టైలరింగ్ లో శిక్షణ తీసుకుంటున్న వారిని చూసి మిగతా అంశాల్లో కూడా శిక్షణ పొందేందుకు నిరుద్యోగులు పెద్ద ఎత్తున కేంద్రానికి వస్తారని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఇందిర మహిళ శక్తి పథకం, పీఎంఈజిపి, ముద్ర, పిఎం ఇంటర్న్‌షిప్ వంటి పథకాలతో రుణాలు తీసుకొని స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు పొంది ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.
అనంతరం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో చింతలపేట వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతిగృహంలో నిర్మించిన మరుగుదొడ్లను ఎంపీ, కలెక్టర్, ఇతర అతిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ నరసింహులు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, యుబీఐ హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు, మహబూబ్ నగర్ రీజినల్ హెడ్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ హెడ్ మురలీకృష్ణ, డీఈవో విజయలక్ష్మి ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, ఎల్డిఎం శ్రీనివాసరావు, ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు, యుబిఐ వివిధ శాఖల మేనేజర్స్, తదితరులు పాల్గొన్నారు.